RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 గురువారం 19 సెప్టెంబర్2024

Digital Edition

## తమిళనాడు ఉప ముఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్..

**మన సాక్షి గొంతుక డెస్క్**

తమిళనాడు ఉప ముఖ్యమంత్రిగా డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్‌ను నియమించే అవకాశం ఉందని (బుధవారం) డీఎంకే వర్గాలు తెలిపాయి. సీఎం ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రస్తుతం రాష్ట్ర క్రీడలు, యువజన సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.రాబోయే 24 గంటల్లో ఆయన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని సమాచారం. అయితే, ఈ నెల ప్రారంభంలో ఎంకే స్టాలిన్ యూఎస్ పర్యటనకు ముందే ఉదయనిధి స్టాలిన్ ఉప ముఖ్యమంత్రి పదవికి ఎదగాలని సూచించాడు.



## వన్ నేషన్- వన్ ఎలక్షన్

**మన సాక్షి గొంతుక డెస్క్**


కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. వన్ నేషన్- వన్ ఎలక్షన్‌కు కేంద్ర మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రామ్ నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికకు కేబినెట్ ఆమోదం తెలిపింది.శీతాకాలం పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఈ నివేదికలో ఇచ్చిన సూచనల మేరకు తొలి దశగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగిన 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతో దేశం మొత్తం నిర్ణీత వ్యవధిలో అన్ని స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలు%ౌ% ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశాలో ఒకేసారి లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరగగా%ౌ% మిగతా రాష్ట్రాల్లో ఒకేసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగడం లేదు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అది పండుగ వాతావరణాన్ని తీసుకొస్తుంది. అయితే, ఎన్నికల నిర్వహణకు భారీ మొత్తం లో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీని వల్ల ప్రజాధనం వృధాగా ఖర్చు అవుతోందని ప్రధాని మోదీ, అమిత్ షాతో సహా బీజేపీ నేతలు చెబుతూ వస్తున్నారు. ఒకసారి లోక్ సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఖర్చు తగ్గించవచ్చని కేంద్రం భావిస్తోంది. ఈ క్రమంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ నినాదాన్ని తెర మీదకు తెచ్చింది. ఇది అమల్లోకి వస్తే భారీగా ఖర్చు తగ్గుతుందని.. అలాగే అభివృద్ధికి ఆటంకం కలగదని బీజేపీ నేతలు పేర్కొన్నారు. అయితే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబోయే ఈ బిల్లు ఆమోదం పొందుతుందో లేదో వేచి చూడాలి. కాంగ్రెస్ మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తోంది.




## వరద బాధితులకు గుడ్ న్యూస్..

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీలో వరద బాధితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అధిక వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీలో వరద బాధితులకుప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అధిక వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.




# ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దిన పీవీ, మన్మోహన్ సింగ్

### ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తాం..





**మన సాక్షి గొంతుక డెస్క్**

పీవీ నర్సింహరావు ప్రధానమంత్రి అయ్యాకపారిశ్రామిక విధానంలో అనేక మార్పులు తెచ్చారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రపంచంతో మనం పోటీ పడేలా విధివిధానాలు మార్చారని తెలిపారు. నేడు మనం ప్రపంచంతో పోటీ పడుతున్నామంటే పీవీ, మన్మోహన్సింగ్ కారణమని అన్నారు .ఎమ్ఎస్ఎమ్ పాలసీ-2024ను సీఎం రేవత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్రులు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సృష్టించేందుకే ఈ కార్యక్రమమని తెలిపారు. పాలసీ లేకుంటే ఏ ప్రభుత్వం నడవదని.. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎమ్ఎస్ఎమ్ఎ పాలసీ తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. వ్యాపార విస్తరణను మరింత సరళీ కృతం చేసేందుకు ఈకొత్తపాలసీఉపయోగపడుతుందన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటీవల్ హామీలను మేము నెరవేరుస్తామని సీఎం వెల్లడించారు. చిన్న గ్రామాలుగ ఉన్న మాదాపూర్, కొండాపూర్ ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందాయని.. ఐటీ, ఫార్మీ రంగాల్లోమనందూసుకుపోతున్నామన్నారు. మంచి పనులు ఎవరూ చేసినా కొనసాగిస్తాం. అందులో సందేహం లేదని తెలిపారు.పట్టాలు పొందిన విద్యార్థులకు ఉద్యోగాలు రావడం లేదు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు.. నైపుణ్యాలు ఉండటం లేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. టాటా ఇండస్ట్రీస్తో మాట్లాడి రూ, 2400 కోట్లు ఐటీఐలను అభివృద్ధి చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రాను వీసీగా నియమించాం. సాంకేతిక నైపుణ్యం లోపించిన వారికి ఉద్యోగాలు రావడం లేదు. యువతలో సాంకేతిక నైపుణ్యం పెంచితే ఉద్యోగాలు వస్తాయి.వ్యవసాయం సంక్షోభంలో ఉంది. వ్యవసాయాన్ని ఎవరూ వదలద్దు.వ్యవసాయం మన సంస్కృతి. రైతులను రుణాల నుంచి విముక్తికల్పించాం. గతంలో కృష్ణా గుంటూరులో ఒక ఎకరం అమ్మితేహైదరాబాద్లో 10 ఎకరాలు వచ్చేవి. ఇప్పుడు హైదరాబాద్లో 1ఎకరం అమ్మితే గుంటూరులో 100 ఎకరాలు కొనొచ్చు. మూసీఅంటే మురికి కూపం కాదు అని నిరూపిస్తాం. మూసీని పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దుతాం. ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. విద్యార్థులకు బట్టలుకుట్టే బాధ్యత కూడా మహిళలకే ఇచ్చాం' అని తెలిపారు.

## సమాధానాలు చెప్పే ధైర్యం ఉందా..



**మన సాక్షి గొంతుక డెస్క్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద టెర్రరిస్టు అంటూ బీజేపీ, శివసేన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇవాళ వన్టౌన్లో కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ షర్మిల ఆధ్వర్యంలో ధర్నాకు దిగింది. మోడీ కేడీ, కిలాడి అంటూ నినాదాలు చేశారు. ఇందులో పాల్గొన్న నేత నోరు పారేసుకున్న నేతలపై అనర్హత వేటు వేయాలని ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ వాస్తవాలు మాట్లాడితే తీవ్రవాదం అంటారా అని మండిపడ్డారు షర్మిల.ఆయన అడిగిన అంశాలపై సమాధానాలు చెప్పే ధైర్యం ఉందా అని బీజేపీ నేతలను ప్రశ్నించారు.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అదే తీవ్రవాదులకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని అంటూ ఆ పార్టీ నేతలు మత మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముస్లింలు, దళితులకు అన్యాయం చేసిన పార్టీ బీజేపీ అని వ్యాఖ్యలు చేశారు. అగ్రవర్ణాలకే అన్ని కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. అట్టడుగు వర్గాల వారి కోసం బీజేపీ ఎప్పుడైనా పనిచేసిందా అని ప్రశ్నించారు. ప్రధాన పోస్టుల్లో ఎంతమంది ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనలో దళితులపై 35శాతం దాడులు జరిగాయన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు.బీజేపీ దారుణాలను ఎత్తిచూపి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. నేడు రాహుల్ గాంధీకే బీజేపీ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ పై నోరుపారేసుకున్న నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు

## రూ.99కే నాణ్యమైన మద్యం

**మన సాక్షి గొంతుక డెస్క్**



నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో.. కీలక నిర్ణయాలను తీసుకున్నారు. నూతన మద్యం విధానానికి ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్.. నాణ్యమైన మద్యం బ్రాండ్లను రాష్ట్రంలో అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది.ఏపీ కేబినెట్ భేటీ ముగిసింది. సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో కొత్త లిక్కర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. సరసమైన ధరకే నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని మంత్రిమండలి నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలానే ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నూతన మద్యం పాలసీలో రూ99కే 180 ఎం ఎల్ క్వాలిటీ లిక్కర్ ఇస్తున్నట్లు మంత్రి పార్థసారధి తెలిపారు. అన్ని ప్రముఖ బ్రాండ్లు అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. కొత్త మద్యం షాపులకు దరఖాస్తు రుసుము రూ 2లక్షలు అని వెల్లడించారు. లాటరీ పద్ధతిలో కొత్త మద్యం షాపులకు లైసెన్సు ఇస్తామన్నారు. మద్యం షాపుల పనివేళలు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. కల్లు గీత కులాలకు మద్యం షాపుల లైసెన్సుల్లో 10 శాతం రిజర్వేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా...

## బచ్చన్నపేటలో దిష్టిబొమ్మ దగ్ధం



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేటలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే, శివసేన ఎమ్మెల్యే దిష్టిబొమ్మలను పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి దగ్ధం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా కూడా ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు అన్నారు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు .మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ కూడా చేసిన అనుచిత ఆలోచన లేని వ్యాఖ్యలు రాహుల్ గాంధీ నాలుక నరికి తీసుకు వచ్చిన వారికి 11 లక్షలు బహుమతి ఇస్తామని ప్రకటించడం ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి.ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని పిలుపు నిచ్చింది. అందుకు చౌరస్తాలో దిష్టి బొమ్మలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఇలాగే మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కచితంగా గుణపాఠం చెప్తామని, వారి పై వారి పార్టీ అధిష్టానం తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా బాలకిషన్ గౌడ్, ఆముదాల మల్లారెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డి,దాచేపల్లి రాజయ్య ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, గుర్రపు బాలరాజు,గంధమల్ల కిష్టయ్య, దిడిగా రమేష్, నీల రమేష్, అల్వాల రమేష్, రవి, నీల మల్లేశం, సందెల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెనుకుల రిత్విక ప్రమాదవశాత్తు మృతి చెందగా "ఆర్థిక సహాయం"

### -కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసిన

### -నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ సౌరం అభిలాష్

**వరంగల్, సెప్టెంబర్ 18 (మన సాక్షి గొంతుక):**

వర్ధన్నపేట నియోజకవర్గం ఏనుమాముల గ్రామంలో తేది 14-09-2024 శనివారం పెనుకుల రాజు స్రవంతి కూతురు రిత్విక ప్రమాదవశాత్తు వేడి నీరు పడడంతో మృతి చెందడం జరిగింది. బుధవారం నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ సౌరం అభిలాష్ రాజు స్రవంతిల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సాహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సౌరం చిన్నయ్య, సౌరం మాణిక్యం, ఇల్లందుల లాజర్, సౌరం ప్రభాకర్, సౌరం అభిషేకం, జన్ను విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను ఘన స్వాగతం

## పలికిన యువ నాయకులు ఇమ్మానుయేల్ రాజ్...



**మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 18.**

తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన తర్వాత మొదటిసారిగా వరంగల్ కి విచ్చేస్తున్న సందర్భంగా టిపిసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి ఇంద్ర గారి కుమారుడు ఇమ్మానుయేల్ రాజ్ గారు చిన్న పెండ్యాల స్టేజి వద్ద ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.వారి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గారు ఉన్నారు. పార్టీ కోసం కృషి చేయాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# 18 వ సారి కొండగట్టు గిరి ప్రదక్షిణ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/మల్యాల**

మల్యాల మండలం కొండగట్టు గిరిప్రదక్షణ చిలుకూరి బాలాజీ స్వామి శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మరాం ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ గిరిప్రదక్షణ ప్రతి పౌర్ణమి రోజు జరుగుతుంది.కొండ పైనుండి తిమ్మయ్యపెల్లి, రాంసాగర్, మధుట్ల నూకపెల్లి మల్యాల %ఇ% రోడ్ మీదుగా ప్రదక్షణ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ యువత లో భక్తి భావం పెంపొందించడానికి కి ఈ ప్రదక్షిణ చెయ్యటం జరుగుతుందన్నారు.చుట్టూ ప్రక్క ప్రాంతాలతో పాటు కరీంనగర్, ఆదిలాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, నుండి భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు.

# ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టిన యువకుడి

## మృతదేహం స్వగ్రామానికి చేరింది...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/మల్యాల**

కోడీమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కంకణాల శ్రీకాంత్(27) ఉపాధి కోసం గత కొంతకాలంగా కతర్ దేశానికి వెళ్ళాడు ఈ క్రమంలో డ్యూటీ అనంతరం వాకింగ్ చేస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతిచెందారు. ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులు తెలంగాణ గల్ఫ్ సమితి ని సమాచారం అందించగా గల్ఫ్ సమితి బృందం ఈ విషయంపై కంపనీ యాజమాన్యంతో మరియు ఇండియన్ ఎంబాసి సహకారంతో స్వగ్రామం పంపించే ఏర్పాట్లు చేశారు.. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ఇంటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సహకారం అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గల్ఫ్ లో మరణించిన వారికి ఎక్స్గ్రేషియా వచ్చేవరకు సహకారం చేస్తామని గల్ఫ్ జేఏసీ నాయకుడు సుందరగిరి శంకరగౌడ్ తెలిపారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు.....





## బజరంగ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుడి నిమర్జనం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/మల్యాల**

మల్యాల మండలం ముత్యంపేట బజరంగ్ సేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని నిమర్జన వేడుక బుధవారం అగరంగా వైభావంగా కన్నుల పండుగగా జరిగింది. చిన్నారులు,మహిళలు కోలాటాలతో, నృత్యాలతో అలరించారు., మంగళ హారతులతో మహా గణనాథునికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ సేన యూత్ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణమాఫీ చేయాలని %దీ=హా% నాయకులను నిరసన



**మన సాక్షి గొంతుక ప్రతినిధి /జగిత్యాల:**

జగిత్యాల జిల్లాలోని రైతులకు పంట రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట %దీ=హా% నాయకులు నిరసన తెలుపుతూ. కలెక్టర్ కు వినతి పత్ర%శీ% అందజేసినారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, విద్యాసాగర్ రావు, సుంకే రవిశంకర్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, బి ఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పల్లెర్లలో స్కూల్,నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో





సెప్టెంబర్18 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎంపీడీవో రాములు నాయక్ మధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు,గ్రామంలో నర్సరీని సందర్శించి వనమహోత్సవం టార్గెట్ ను పూర్తి చేయాలని ఆదేశించారు, స్థానిక హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు,అనంతరం విద్యార్థులకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తన సొంత డబ్బులతో విద్యార్థులకు క్రీడా దుస్తులను కొనుగోలు చేసి వాటిని ఎంపీడీవో రాములు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జె.రవీందర్,విజయ్ కుమార్ రెడ్డి,త్యాగరాజా చారి,షేమిమ్, షమిన బేగం,వెంకట్ నర్సయ్య, పి.శేఖర్,విజయ,పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్,కారోబార్ స్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతికి సంతాపం

### తెలిపిన మండల ముఖ్య నాయకులు



సెప్టెంబర్18 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత,మాజీ సర్పంచ్,చేనేత నాయకుడు ఏలే మల్లయ్య అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు,వారి పార్థివ దేహానికి తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు,ఈ సందర్భంగా కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ పల్లెర్ల గ్రామానికి మాజీ సర్పంచ్ గా,పద్మశాలి కులస్తులకు చేనేత సహకార సంఘం మాజీ చీఫ్ ప్రమోటర్ గా సేవలను అందించారని గుర్తు చేశారు,వారి ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్,గుర్రం మల్లేష్,చేనేత సంఘం డైరెక్టర్లు,చేనేత నాయకులు,కాంగ్రెస్ నాయకులు,పద్మశాలి కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు,

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జగిత్యాల**




జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ మాత శిశు ఆసుపత్రుల్లో బిల్డింగ్స్ సర్వీసెస్ ఇంప్రూవ్మెంట్ చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. షిఫ్టుల వారిగా పిఆర్ఓ లను నియమించి గర్భిణీ స్త్రీలకు సేవలను పెంపొందించాలని సూచించారు.హాస్పిటల్ కి వచ్చి నా పేషంట్ల పట్ల ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సేవలను నిరంతరం అందించాలని తెలిపారు డాక్టర్ అందుబాటులో వారు వారి డిపార్ట్మెంటల్ వారీగా సేవలను పెంపొందించాలని మెరుగైన వైద్యం అందించాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ ఎల్ రాములు ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి డాక్టర్ సుమన్ రావు ఆర్ఎంవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ రీ ఓపెన్ చేసిన తడిసిన మల్లారెడ్డి



సెప్టెంబర్ 18 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధితుక్కాపురం గ్రామం లో గత 30 రోజుల నుండి ఆర్వో వాటర్ ఫిల్టర్ పాడైనది గ్రామంలోని ప్రజలు మంచినీళ్ల కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని తుక్కాపురం బిజెపి గ్రామ శాఖ,తుక్కాపురం తాజా మాజీ సర్పంచ్ రాజు బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి దృష్టికి సమస్యను తీసుకొచ్చారు వారు వెంటనే స్పందించి సుమారు 50000/- రూపాయల సామాగ్రిని సమకూర్చి ప్రజలకు అందుబాటులో వాటర్ ప్లాంట్ ను రీ ఓపెన్ చేయించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, మరుపాక అంజయ్య,మేడబోయిన నరేష్,కొల్లుజు రాజు,మల్లయ్య, బిక్షపతి,మల్లెల వెంకన్న, గిరిబాబు,యాటసాయి,గడ్డం సాయి, మహేష్,శ్రీధర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశుని నిమర్జన వేడుక...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి / మల్యాల**





మల్యాల మండలం ముత్యంపేట లో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు గణపతి నిమర్జనం వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో గణేశుని కి వీడ్కోలు పలికారు.డప్పు చప్పుల్లా మధ్య చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహకంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేసి నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్స్ యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## గణపతి లడ్డు కైవసం చేసుకున్న కళ్యాణ్ శ్రీనివాస్

**గణపతి లడ్డు కైవసం చేసుకున్న భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాలనీ వాసులు**



**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



బడంగ్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ కృష్ణ కాలనీ ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డు వేలం పాట లొ మంగళవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో రూ లడ్డు మాస్ కళ్యాణ్ శ్రీనివాస్ 81000 రూపాయలతో వేలంపాటలో లడ్డుని దక్కించుకున్నారు మరియు కలశమును 30 వేల రూపాయలతో బంకాల చెన్నయ్య ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, శేఖర్, సతీష్, రవికాంత్ రెడ్డి, రాఘవేందర్, రమణ, గాంధీ, మోహన్, ప్రసాద్, సంధ్య, సందీప్ రెడ్డి, రజినీకాంత్, రాఘవేందర్, కాటారం రాజు, సాయి తేజ, శ్రీశైలం, రాజేష్మ, భాస్కర్, నాయకు, రాఘవేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, దుర్గ ప్రసాద్, మరియు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి** ములుగు సెప్టెంబర్ 18: ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగు తున్నారు.